పదునైన ప్రశ్నల్ని సంధిద్దాం ! శాస్త్రీయ ప్రగతినే సాధిద్దాం !!



సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మా బొరుసు వంటివి !
అన్ని రంగాలలో ప్రత్యామ్నాయాల్ని రూపొందించకుండా వ్యవస్థను మార్చడం కల్ల !

కదలండి ! కదిలించండి !! కదలిరండి !!!

2025 ఫిబ్రవరి 8, 9 తేదీలలో గుంటూరు జిల్లా, మంగళగిరి సమీపములోని చార్వాకాశ్రమంలో జరిగే

# 33వ జాతీయ నాస్తికమేళాకు

మీ మీ కుటుంబాలతో తరలిరండి !

నాస్తికమేళా రూపశిల్పి :
**చార్వాక రామకృష్ణ**

**మిత్రులారా !**

33వ జాతీయ నాస్తికమేళా మీ అందరికీ స్వాగతం పలుకుతోంది. ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిలో భాగంగా ఈ పండుగను 32 ఏళ్ళ క్రితం రూపొందించి మనకు అందించిన చార్వాక రామకృష్ణ భౌతిక, హేతువాద, నాస్తిక రంగాలలో చేసిన కృషినీ జ్ఞాపకం చేసుకుంటూ, వారి స్ఫూర్తితో ముందుకు సాగుదాం !

నాస్తిక ఉద్యమం అంటే కేవలం దైవ భావాన్ని తిరస్కరించటమే కాదు. అది ఒక శాస్త్రీయమైన ఆలోచనా విధానం. అది పరిశోధనాశాలల్లో నిరూపితమైన శాస్త్ర విజ్ఞానాన్ని నమ్ముతుంది. అది మరింత పురోగమించడానికి తోడ్పడుతుంది. అమానవీయమైన సామాజిక వ్యవస్థ స్థానంలో సమసమాజ నిర్మాణంలో అది పాలు పంచుకుంటుంది.

ప్రశ్న గుర్తు మన నాస్తిక సమాజం చిహ్నం. ప్రశ్నించడం ద్వారానే యుగయుగాలుగా ప్రజలు ప్రగతి సాధించారు. అయితే ప్రశ్నించడాన్ని అడ్డుకుంటుంది సనాతనం. ఏదీ మారదు. ఉన్నది వున్నట్లే ఉండాలి అనే సూత్రాన్ని ప్రశ్నించిన చార్వాకులను సనాతనం శిక్షించింది. క్రీస్తుపూర్వం 5వ శతాబ్దంలో తత్వవేత్త సోక్రటీసుకు విషమిచ్చి చంపింది. 16వ శతాబ్దంలో శాస్త్రవేత్త బ్రూనోను తలక్రిందులుగా వేలాడేసి క్రింద మంటబెట్టి చిత్ర హింసలతో తగులబెట్టింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల పక్షాన ప్రశ్నించే వారిని పాలక వర్గాలు శిక్షిస్తూనే వున్నాయి. తాజా ఉదాహరణలు : స్టాన్‌స్వామి, జి.ఎన్. సాయిబాబా మరణాలే ! ఉపా చట్టాన్ని దుర్వినియోగపరుస్తూ ప్రజాస్వామిక వాదులనూ, గిరిజనులనూ విచారణ లేకుండా ఏళ్ళ తరబడి నిర్బంధించడం మరో ఉదాహరణ.

ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో భావవాదమూ, భౌతికవాదమూ అంటే అస్తికత్వమూ, నాస్తికత్వమూ అనాదిగా జమిలిగా సాగుతున్నాయి. ఇవి ఈనాటివి కావు. అయితే అసంఖ్యాక ప్రజలను విద్యకు, విజ్ఞానంకు దూరం చేసి, వారిని కేవలం కొంతమంది స్వార్థపర శక్తులకు బానిసలుగా వుండేవారిగా, కాయకష్టం చేసి సంపద సృష్టించే వారిగా చేయడంతో వారు ప్రశ్నించే, ఎదురుతిరిగే చైతన్యం కోల్పోయి దేవుళ్ళను, మూఢ నమ్మకాలను నమ్మడం ప్రారంభించారు. ఈ స్వార్థపర శక్తులే సమాజంపై తమ పట్టు సడలకుండా ఉంచడానికి అనేక పండుగలలో మత భావనలను చొప్పించారు. వేలాది దేవుళ్ళను, దేవతలను, గ్రామ దేవతలను సృష్టించారు. వారి పట్ల భయభక్తులను ఏర్పరిచారు.

వలస పాలకులైన తెల్లవారు దేశాన్ని మన నల్లవారికి అప్పచెప్పి ఇప్పటికి 77 సంవత్సరాలు గడచినా, దేశం సార్వత్రిక సామాజిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ప్రజలకు మతం తాత్కాలిక ఉపశమనం కలిగిస్తుందని మార్క్స్ అన్నారు. ఈనాడు గుడులు, గోపురాలు, వాస్తు, జ్యోతిష్యాలు, యజ్ఞ యాగాలు, తావీదులు, రక్ష రేకులు, రంగురాళ్ళు, దర్గాల వద్ద పూజలు, స్వస్థత కూటములు లాంటి వెంట ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న గుడ్డి నమ్మకంతో పరిగెడుతున్నారు. ముఖ్యమంత్రులు రాజశ్యామల యాగాలు మొదలైనవి తమ అధికారం నిలుపుకోవడానికి చేసినా పదవులు కోల్పోతున్నారు. పాలకవర్గాలు ప్రజలకు అవసరమైన కూడు, గుడ్డ, నీడ సమకూర్చడంలో విఫలులయ్యాయి. సరైన విద్యను అత్యధికులకు అందించలేకపోయాయి. రైతులకు, కార్మికులకు జీవన భద్రత కల్పించలేకపోయాయి. అన్ని పార్టీల మంత్రులూ, శాసనసభ్యులూ, పార్లమెంట్ సభ్యులూ, అధికారులూ అవినీతిలో మునిగిపోయి ఎవరి వాటా వారు పంచుకుంటూ ప్రజలను గాలికి వదిలేశారు. ప్రజా కర్షక పథకాలతో వారిని మోసం చేస్తున్నారు. పాలకుల ఉచిత పథకాల డొల్లతనం–ప్రజలకు ఉచితంగా ఇస్తున్న బియ్యం వేలాది టన్నులు కాకినాడ నుండి ఆఫ్రికా దేశాలకు తరలిస్తున్న వాస్తవం బయటపెడుతోంది. ఇటువంటి సంక్షోభ పరిస్థితుల్లో దిక్కులేని మాకు నీవే దిక్కని గుడులకూ, గోపురాలకు, జాతర్లకూ, పుష్కరాలకు ప్రజలు పోటెత్తుతున్నారు. ఈ వాతావరణాన్ని మరింత పెంచడానికి ప్రభుత్వం ఈ యాత్రికులకు ప్రత్యేక రైళ్ళు, బస్సులు ఏర్పాటు చేసి, ప్రజల అజ్ఞానాన్ని అమాయకత్వాన్ని సొమ్ము చేసుకుంటోంది.

సామ్రాజ్యవాద కార్పోరేట్లకు అమ్ముడుపోయిన నేటి పాలక వర్గాలు ఎక్కడో కొండల్లో జీవిస్తున్న గిరిజనుల జీవితాల్లో కూడా చిచ్చు పెట్టాయి. అటవీ సంరక్షణ చట్టాల పేరుతో గిరిజన ప్రాంతాల్లోని ఖనిజాలను కార్పోరేట్లకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. గిరిజనులు వారి వారి కొండప్రాంతాల నుండి ఖాళీ చేయించడానికి వారిలో వారికి తగాదాలు సృష్టించి మణిపూర్‌లో మారణహోమాన్ని రగిలించి, ఆ సమస్య పరిష్కారానికి ఏ మాత్రం కృషి చేయడం లేదు.

న్యాయ వ్యవస్థ కూడా అస్తవ్యస్తమైపోయింది. రిటైరైన న్యాయమూర్తులు రిటైరైన తర్వాత ప్రభుత్వ పదవులలో చేరి వారిచ్చిన తీర్పుల నిజాయితీని సందేహించేట్లు చేస్తున్నారు. ఎన్ని నేరారోపణలు వున్నా బెయిల్ ఇచ్చి సంవత్సరాల తరబడి విచారణను వాయిదా వేస్తూ, చట్టాలను అపహాస్యం చేస్తున్న వాస్తవం మన కళ్ళముందు వుంది. ఇటీవల రిషితేశ్వరి ఆత్మహత్యకు కారకులెవరో, ఆమె రాసిన ఉత్తరంలోనే వున్నా, నేర నిరూపణ కాలేదని కేసు కొట్టివేశారు. కారంచేడు, చుండూరులలో దళితులపై జరిగిన దాడులపై కేసులు కూడా ఇలాగే నీరుకార్చారు. ఈ నేపథ్యంలో కలకత్తాలో మహిళా డాక్టరు దారుణ హత్యకు కారకులైన అధికారులకు కూడా శిక్షలు పడుతాయో లేదో ! పైపెచ్చు నిచ్చెన మెట్ల సమాజాన్ని సమర్థించే మనుధర్మాన్ని పాటించాలనే ప్రచారం పాలకులు చేస్తున్నారు.

ఈనాడు దేశంలో తరతరాలుగా విచ్చలవిడిగా పెరిగిన మత సంస్కృతికి తోడుగా సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రజలను వెనక్కి నడిపిస్తోంది. విద్య కేవలం డబ్బు సంపాదించడానికి మాత్రమే ఉపయోగించే సాధనంగా సామ్రాజ్యవాదులు రూపొందించగా, దానినే మన పిల్లలపై రుద్దుతున్నారు. మత సంబంధమైన అశాస్త్రీయ అంశాలను ప్రవేశపెట్టి వాటినే నేర్పుతున్నారు. విద్య కేంద్రీకరణను, కార్పోరేటీకరణను ప్రోత్సహిస్తూ నీట్ తరహా పరీక్షలు నిర్వహిస్తూ నీట్, యు.జి.సి.నెట్ పరీక్షలలో అక్రమాలు చేస్తున్నారు.

ప్రగతిని కోరే మనమందరం, మన జీవితాలలో అనుక్షణం చొరబడుతున్న అభివృద్ధి నిరోధక శక్తులను నిరోధించే ఉద్యమాలు నడపాలి. ఫాసిస్టు ధోరణులను ప్రదర్శిస్తున్న పాలకులను ప్రశ్నిస్తూ భావ వికాస ఉద్యమంలో భాగంగా జరుగుతున్న 33వ నాస్తిక మేళాకు అందరూ హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.

(త్రిప్పిచూడుము)

## 08-02-2025 - శనివారం ఉ॥ 9 గం.లకు ప్రారంభం

స్వాగతం : **పి. మౌనిక**, S.S.F. కార్యదర్శి, ఫిరా సభ్యురాలు
అధ్యక్షులు : **సి.హెచ్. శివారెడ్డి**, నాస్తికసమాజం
అంశం : **భవిష్యత్తు ఆలోచనాపరుడు - పెరియార్**
వక్త : **ఆర్. తమిళ సెల్వన్**, అధ్యక్షులు, ది రేషనలిస్ట్స్ ఫోరమ్, తమిళనాడు
(తెలుగు అనువాదం వుంటుంది)
అంశం : **మతము - మహిళలు**
వక్త : **డా॥ చల్లపల్లి స్వరూపరాణి**, ప్రొఫెసర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
అంశం : **సైన్స్.. మీదా ? మాదా ?**
వక్త : **డా॥ కె. విజయ కుమార్**, ప్రొఫెసర్, ఎయిమ్స్, రాయ్‌పూర్

### భోజన విరామం

స్వాగతం : **డి.హెచ్.జి. పోలప్ప**, నాస్తిక సమాజం
అధ్యక్షులు : **ఇ. ఉమామహేష్**, నాస్తికసమాజం
అంశం : **భారతీయ నాస్తికవాదం**
వక్త : **జి. భార్గవ**, న్యూ సోషలిస్ట్ ఇనీషియేటివ్
అంశం : **అభ్యుదయవాదులు తరగతిగదిని ఆసక్తికరంగా మార్చడం ఎలా ?**
వక్త : **డా॥ వి. బ్రహ్మారెడ్డి**, వ్యవస్థాపక సభ్యులు, జనవిజ్ఞానవేదిక
అంశం : **ఆదిమ మతాలు - విశ్వాసాలు**
వక్త : **డి. సోమసుందర్**, జాతీయ కార్యదర్శి, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్

### టీ విరామం

స్వాగతం : **గంజి ఈశ్వరలింగం**, అమ్మ నేత్ర, అవయవ, శరీరదాన ప్రోత్సాహకుల సంఘం
అధ్యక్షులు : **బి. వెంకటరెడ్డి**, నాస్తిక సమాజం
అంశం : **ఆహారం - ఆరోగ్యం**
వక్త : **డా॥ కె. శంకర్**, పూర్వ రిజిస్ట్రార్, డా॥ వై.ఎస్.ఆర్. హెల్త్ యూనివర్సిటీ ఆఫ్ సైన్సెస్
అంశం : **మతము - మూఢనమ్మకాలు**
వక్త : **కుంబారి వీరభద్రప్ప**, కన్నడ రచయిత
(తెలుగు అనువాదం వుంటుంది)
అంశం : **ఖగోళ విజ్ఞానం**
నిర్వహణ : **ప్లానిటరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా**
కార్యదర్శి నివేదిక : **స్టాలిన్**, నాస్తిక సమాజం

ది. 08-02-2025 శనివారం సాయంత్రం 6 గం.లకు **"నిప్పులపై నడక"**
**సాంస్కృతిక కార్యక్రమాలు**
పర్యవేక్షణ : **పల్లవోలు రమణ**, **జీడి సారయ్య**, భారత నాస్తిక సమాజం (1995),
**జె.వి. కృష్ణయ్య**, ఫిరా ఉపాధ్యక్షులు, **పద్మావతి**, నాస్తిక సమాజం

ది. 09-02-2025 ఆదివారం
సాయంత్రం 4 గం. మంగళగిరిలో
**ప్రజా ప్రదర్శన**

**నాస్తిక, హేతువాద, ప్రగతిశీల సాహిత్యం లభించును.**

## 09-02-2025 - ఆదివారం ఉ॥ 9 గం.లకు ప్రారంభం

స్వాగతం : **ఇ. నరసింహ**, భౌతికవాది
అధ్యక్షులు : **ఎన్. స్వరాజ్యలక్ష్మి**, జాతీయ అధ్యక్షులు, జనవిజ్ఞానవేదిక
అంశం : **భారతదేశంలో ఫాసిజం**
వక్త : **డా॥ ఎస్. తిరుపతయ్య**, ప్రధాన కార్యదర్శి, మానవ హక్కుల వేదిక, తెలంగాణ.
అంశం : **పెరుగుతున్న ఫాసిజం - మన కర్తవ్యాలు**
వక్త : **రమేష్ పట్నాయక్**, కన్వీనర్, ఆం.ప్ర. విద్యా పరిరక్షణ కమిటి
అంశం : **మను ధర్మమా ? రాజ్యాంగ ధర్మమా ?**
వక్త : **డా॥ చెన్నుపాటి దివాకర్ బాబు**, ప్రిన్సిపాల్,
శ్రీమతి వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల, విజయవాడ

### భోజన విరామం

స్వాగతం : **రంగ ప్రశాంత్**, పూలే, పెరియార్, అంబేద్కర్ ఆలోచనా వేదిక
అధ్యక్షులు : **సావత్ సుధాకర్**, భౌతికవాది
అంశం : **మతము - మత తత్వము**
వక్త : **బి. రామయ్య**, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు
అంశం : **కుల నిర్మూలన**
వక్త : **కె. కృష్ణ**, కార్యదర్శి : కుల నిర్మూలన పోరాట సమితి
చర్చ : **నాస్తికవాద కార్యాచరణ - వారి అనుభవాలు - కర్తవ్యాలు**
నిర్వహణ : **జీడి సారయ్య**, భారత నాస్తిక సమాజం (1995)
**చైతన్య గంగిరెడ్డి**, నాస్తికులు

**సందేహాలు - సమాధానాలు** ముగింపు : **ఎ. భాస్కర్** నాస్తికసమాజం

నాస్తిక, హేతువాద, అభ్యుదయ పద్యాలాపన...
**గోపు చంద్రరావు, కన్నెబోయిన అంజయ్య**

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ప్రజానాట్యమండలి,
ప్రజా నాస్తిక కళామండలి, ప్రజాకళా మండలి,
ప్రజా కళాకారులు, అరుణోదయ మరియు వివిధ ప్రజా సంఘాల
కళాకారుల సాంస్కృతిక కార్యక్రమములు కలవు.

# నాస్తిక సమాజం

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ

వివరాలకు: **బి. సుధాకర్**, చార్వాకాశ్రమం,
నిడమర్రు పోస్ట్, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. సెల్ : 9290619550.
https://charvaka.co.in

భోజన, వసతి సౌకర్యం కలదు

విజయవాడ – గుంటూరు మార్గంలో మంగళగిరి కలదు.
మంగళగిరి పాత బస్టాండ్ నుండి
నిడమర్రు, చార్వాకాశ్రమానికి ఆటోలు, బస్సులు సౌకర్యం కలదు.

# నాస్తిక సమాజం సవాల్ !

**దేవుడు, మహిమలు నిరూపించండి ! పది లక్షల రూపాయలు బహుమతి పొందండి !!**

## బహిరంగ వేదికపై ఉమ్మడి చర్చకు సంప్రదించండి :

## నాస్తిక సమాజం

జాతీయ కార్యాలయం : చార్వాకాశ్రమం, నిడమర్రు పోస్ట్, మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. సెల్ : 9290619550.
E-Mail : voiceofcharwaka@gmail.com Website : www.charvaka.co.in